నగరీకరణ

జనావాసాలను భారత నాగరికతలో మొదటి అడుగుగా పేర్కొన వచ్చు. సంచార జీవనాన్ని వదిలి మానవుడు స్థిరజీవనాన్ని ప్రారంభించటంతో జనావాసాలు ఏర్పడ్డాయి. గ్రామాలు మొట్టమొదటి జనావాసాలు. వ్యవసాయరంగంలో ఉత్పాదకతలు పెరగటంతో కొంత జనాభా వ్యవసాయ ప్రక్రియల నుండి బయటకు వచ్చి వ్యవసాయేతర ప్రక్రియలను ప్రారంభించింది. దీంతో నగరీకరణ ప్రారంభమైంది. భారత దేశంలో నగరీకరణ స్వాతంత్ర్యం తర్వాత బాగా విస్తరించింది. కానీ ఇప్పటికీ భారతదేశంలో 70 శాతానికిపైగా జనాభా గ్రామాల్లోనే నివసిస్తున్నారు. భారతదేశాన్ని 'గ్రామాల దేశంగా' పిలుస్తారు. ఐదులక్షలకుపైగా ఉన్న గ్రామాలే భారతీయ సంస్కృతి, ఆర్థిక వ్యవస్థలకు పట్టుగొమ్మలు. అయితే మన దేశంలోని గ్రామాలు చాలా చిన్నవి. భారతదేశంలో నగరీకరణకు ఎంతో చరిత్ర ఉంది. సింధు నాగరికత కాలంలోని హరప్పా, మొహంజదారోల నుండి నేటి మహా నగరాల వరకు నగరీకరణ ప్రస్తానం సుదీర్ఘం. ప్రాచీన కాలంలో నగరీకరణం కేవలం పరిపాలన కేంద్రాలకే పరిమితం. మధ్యయుగాల కాలంలో వాణిజ్య పట్టణాలు నగరీకరణాన్ని ప్రభావితం చేశాయి. బ్రిటిష్ వలస పాలన కాలంలో రైలుమార్గాలు, రేవు పట్టణాలు, పారిశ్రామిక ప్రక్రియలు నగరీకరణకు దిశానిర్దేశం చేశాయి. స్వాతంత్ర్యానంతరం పారిశ్రామిక ప్రక్రియతోపాటు సేవారంగం అభివృద్ధి, గనుల తవ్వకం నగరీకరణలో కీలకపాత్ర పోషించాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో నగరీకరణ సంపన్నతను సూచిస్తుంది. కానీ భారతదేశంలో నగరీకరణ పునాదులు పేదరికంపై పేర్చినవి. గ్రామీణ, పట్టణ వలసలే నగరీకరణానికి ప్రధాన కారణం. గ్రామీణ ప్రాంతాల్లో బతుకుదెరువు లేని వ్యవసాయ కూలీలు పట్టణాలు, నగరాలకు జీవనోపాధి కోసం వలస వెళుతున్నారు. వలసలు ప్రధానంగా పెద్ద నగరాల దిశగా జరుగుతున్నాయి. అందువల్లే పెద్దనగరాలు చాలా వేగంగా విస్తరిస్తున్నాయి. కానీ చిన్న, మధ్య తరగతి పట్టణాలు ఎదుగు బొదుగు లేకుండా ఉన్నాయి. నగరీకరణలో వాటి పాత్ర నామమాత్రమే అని చెప్పాలి. అందుకే మనదేశ నగరీకరణాన్ని 'జీవనాధార వ్యవసాయం'గా పిలుస్తారు. వలసవస్తున్న నిరుపేద వ్యవసాయ కూలీలు నగరాల్లోని మురికివాడల్లో నివాసం ఉంటున్నారు. దీంతో అన్ని ప్రధాన నగరాల్లో మురికివాడలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. మురికి వాడల నిర్వహణ, నగర పాలనలో ఒక పెద్ద సవాల్‌గా మారింది. 2001 జనాభా లెక్కల ప్రకారం ముంబై మెట్రోపాలిటన్ నగరంలో 45 శాతానికి పైగా జనాభా మురికివాడల్లో నిసిస్తున్నారు. మురికి వాడల నిర్మూలన పథకాలు విజయవంతం కాలేదు. మురికి వాడల నిర్మూలనా ప్రయత్నాలకు తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. అనేక సందర్భాల్లో ఇది శాంతి భద్రతల సమస్యగా కూడా పరిణమించింది. దాంతో ప్రభుత్వం మురికి వాడల సమస్యను మానవీయకోణంలో చూడటం ప్రారంభించింది. తదనుగుణంగా ప్రస్తుతం



మురికివాడల అభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. పక్కాగృహ వసతి, మురికి వాడల ప్రాంతంలో మంచినీరు, మురుగునీరు పారుదల, విద్యుత్ శక్తి, విద్య, ప్రాథమిక ఆరోగ్యం వంటి కనీస సదుపాయాలను కల్పించటం ద్వారా మురికి వాడలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. చిన్న, మధ్యతరగతి పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ నగర ప్రాంతాల పునరుద్ధరణ పథకంలో భాగంగా మురికివాడల అభివృద్ధి నగరాల్లో ట్రాఫిక్ రద్దీ, పౌర సదుపాయాల కల్పనపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. భారతదేశంలో నగరాల అంతర్ నిర్మాణాన్ని పరిశీలిస్తే ఇవి ప్రధానంగా సెక్టారు నమూనాలో ఉన్నట్టు తెలుస్తుంది. అయితే మధురై, వారణాసి, వంటి కొన్ని ప్రాచీన నగరాలు మాత్రమే ఏక కేంద్రీయ వలయాల నమూనాను కలిగి ఉన్నాయి. మెట్రోపాలిటన్ నగరాల అంతర్ నిర్మాణాన్ని వాటినుండి వెళ్లే జాతీయ రహదారులు, రైలు మార్గాలు నియంత్రిస్తున్నాయి. విధుల పరంగా పరిశీలించి నట్లయితే మన దేశంలో నగరాలు బహుళ విధులను నిర్వహిస్తున్నాయని చెప్పొచ్చు. నగరాల్లో ఉన్న కొన్ని ప్రాంతాలు కనీసం కొన్ని విధులను నిర్వహించడం కూడా కనిపించదు. భారతదేశ నగరీకరణలో ఇంకొక ప్రధాన సమస్య పెద్ద చిన్న నగరాలు, పట్టణాల మధ్య, వాటిని ఆవరించి ఉన్న గ్రామీణ ప్రాంతాల మధ్య పటిష్టమైన సంబంధాలు లేకపోవడం. దీనివల్ల అనేక నగరాలు, పట్టణాలు వృద్ధి కేంద్రాలుగా ఎదగలేకపోతున్నాయి.

నమూనా ప్రశ్నలు

1. భారతదేశంలో అత్యధికంగా నగరీకరణ జరిగిన రాష్ట్రమేది?
   ఎ) మహారాష్ట్ర బి) తమిళనాడు
   సి) గుజరాత్ డి) పశ్చిమ బెంగాల్
2. భారత దేశంలో అత్యధికంగా నగరీకరణ చెందిన ప్రాంతం?
   ఎ) దక్షిణ భారత దేశం బి) ఉత్తర భారత దేశం
   సి) తూర్పు భారత దేశం డి) పశ్చిమ భారత దేశం
3. ఈశాన్య భారత దేశంలో అత్యధికంగా నగరీకరణ చెందిన రాష్ట్రం?

ఎ) అసోం బి) నాగాలాండ్
సి) మిజోరం డి) మణిపూర్

4. 2001 జనాభా లెక్కల ప్రకారంమిలియన్ ప్లస్ నగరాలు కానివి?
1) అసన్‌సోల్ 2) కొచ్చిన్
3) పనాజి 4) జంషెడ్‌పూర్
ఎ) 3 మాత్రమే బి) 3, 4
సి) 1, 3 డి) పైవేవీ కావు

5. కింది నగరాలను రాష్ట్రాలతో జతపరచండి.
ఎ) అసన్‌సోల్ 1) పంజాబ్
బి) లూధియానా 2) ప.బెంగాల్
సి) జంషెడ్‌పూర్ 3) మహారాష్ట్ర
డి) కళ్యాణ్ 4) జార్ఖండ్

	ఎ	బి	సి	డి
ఎ)	4	1	3	2
బి)	2	3	4	1
సి)	3	1	4	2
డి)	2	1	4	3

6. తప్పుగా ఉన్న జంటను గుర్తించండి
1) నాగ్టా – గ్వాలియర్
2) హడప్సర్ – పుణే
3) ఘట్‌కోపర్– ముంబై
ఎ) 1 మాత్రమే బి) 2, 3
సి) 1, 2 డి) పైవేవీ కావు

7. ముంబై మెట్రోపాలిటన్ నగరంలో భాగం కాని ప్రాంతం?.
1) విక్రోలి 2) ఉలాస్ నగర్
3) కొల్హాపూర్
ఎ) 2, 3 బి) 3 మాత్రమే
సి) 1, 3 డి) పైవన్నీ

8. జతపరచండి
ఎ) గాంధీ నగర్ 1) కలప ఉత్పత్తి కేంద్రం
బి) దీమాపూర్ 2) పరిపాలనా కేంద్రం
సి) పారదీప్ 3) రేవు పట్టణం
డి) రాణిగంజ్ 4) గనుల కేంద్రం

	ఎ	బి	సి	డి
ఎ)	2	1	4	3
బి)	1	2	3	4
సి)	2	1	3	4
డి)	1	2	4	3

9. కింద వాటిలో కంటోన్మెంట్ పట్టణాలేవి?
1) అంబాలా 2) మీరట్
3) కాట్పాడు
ఎ) 1, 2 బి) 2 మాత్రమే
సి) 2, 3 డి) పైవన్నీ

10. 2001 జనాభా లెక్కల ప్రకారం నగర జనావాసంగా గుర్తించడానికి ఉండాల్సిన కనీస జనాభా ?
ఎ) 2000 బి) 5000
సి) 10,000 డి) 20,000

11. మన దేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం మెట్రోపాలిటన్ నగరాల సంఖ్య?
ఎ) 20 బి) 25 సి) 30 డి) 35

12. 2001 జనాభా లెక్కల ప్రకారం సుమారుగా ఎంత శాతం నగర జనాభా ఆరు మెగా నగరాలలో కేంద్రీకృతమై ఉంది?
ఎ) 10 బి) 12 సి) 15 డి) 20

13. దేశ రాజధాని ప్రాంతం– ఢిల్లీ కింది ఏ రాష్ట్రాలలో విస్తరించి ఉంది?
1) ఉత్తర ప్రదేశ్ 2) హర్యానా
3) రాజస్థాన్ 4) మధ్యప్రదేశ్
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 1 మాత్రమే డి) పైవన్నీ

14. భారతదేశంలో ప్రణాళికాబద్ధంగా రూపకల్పన చేసిన నగరమేది?
ఎ) గాంధీనగర్ బి) దిస్పూర్
సి) ఛండీగఢ్ డి) ఢిల్లీ

15. మురికివాడల జనాభా అత్యల్పంగా ఉన్న ప్రధాన మెట్రోపాలిటన్ నగరం?
ఎ) బెంగళూరు బి) వారణాసి
సి) కొచ్చిన్ డి) అమృత్‌సర్

16. హిమాలయ సానువులలో ఏర్పడిన ప్రధాన మార్కెట్ పట్టణమేది?
ఎ) ముస్సోరి బి) డార్జిలింగ్
సి) జమ్మూ డి) సిలిగురి

17. కింద వాటిలో రైల్వే కూడలి పట్టణాలను గుర్తించండి?
1) లోండా 2) ఝాన్సీ
3) హోషంగాబాద్
ఎ) 1 మాత్రమే బి) 1, 2
సి) 2 మాత్రమే డి) పైవన్నీ

18. ప్రాచీన భారతదేశ రాజధాని పట్టణమేది?
ఎ) మధురై బి) జైపూర్
సి) కటక్ డి) కౌసాంబి

19. భారతదేశంలో నగరీకరణాన్ని ప్రభావితం చేస్తున్న అంశాలు?
ఎ) పారిశ్రామికీకరణ బి) సేవా రంగం
సి)గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
డి) జనాభా పెరుగుదల రేటు

20. ఇటీవల ఏ మెట్రోపాలిటన్ నగరంలో బస్ ర్యాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (BRTS)ను ప్రవేశ పెట్టారు?
ఎ) కోల్‌కత బి) ఢిల్లీ
సి) చెన్నై డి) అహ్మదాబాద్

21.ఏ మెట్రోపాలిటన్ నగర పరిధిలోకి సాల్ట్‌లేక్ సిటీ వస్తుంది?

ఎ) కోల్‌కత బి) ముంబై

సి) ఢిల్లీ డి) జైపూర్

22.భారతదేశంలో ఏ ప్రాంతంలో మెగాపాలిస్ అభివృద్ధి చెందడానికి అవకాశాలున్నాయి?

ఎ) హుగ్లీ బేసిన్ బి) కావేరీ బేసిన్

సి) మలబార్ తీరం డి) మహారాష్ట్ర, గుజరాత్ తీరాలు

23.వాంబే పథకం ప్రధాన ఉద్దేశం?

ఎ) నగర ప్రాంతాల పేదరికం

బి) గృహ వసతి సి) నగర ప్రజారోగ్యం

డి) నగర అవస్థాపన సౌకర్యాలు

సమాధానాలు

1	బి	2	డి	3	సి
4	ఎ	5	డి	6	డి
7	బి	8	సి	9	ఎ
10	బి	11	డి	12	డి
13	ఎ	14	సి	15	ఎ
16	డి	17	బి	18	డి
19	సి	20	బి	21	ఎ
22	డి	23	బి		

భారతదేశం... నగరీకరణ

పాశ్చాత్య దేశాలలో పారిశ్రామికీకరణ.. నగరీకరణకు దారితీసింది. నగరీకరణను సామాజిక, ఆర్థికాభివృద్ధికి గీటురాయిగా పరిగణిస్తారు. కానీ, భారతదేశం వంటి తృతీయ ప్రపంచ దేశాలలో... గ్రామీణ ప్రాంతాల నుంచి నిరుపేద వ్యవసాయ కూలీలు ఉపాధి కోసం నగరాలకు, పట్టణాలకు వలస వెళ్లడం నగరీకరణకు దారి తీస్తుంది. ఈ రకమైన జీవనాధార నగరీకరణ... అనేక సమస్యలకు కారణమవుతోంది!!

భారతదేశంలో జనాభా లెక్కల కమిషనర్ రెండు రకాల నగర జనాభాలను గుర్తించారు. అవి: 1. సెన్సస్ పట్టణాలు, 2. చట్టబద్ధ పట్టణాలు. చట్టబద్ధంగా మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్, నోటిఫైడ్ ఏరియా కమిటీ లేదా కంటోన్మెంట్ బోర్డు హోదా కలిగిన జనావాసాలను పట్టణాలుగా గుర్తిస్తారు. కనీసం 5000 జనాభా, కనీసం 400 (చ.కి.మీకు) జనసాంద్రత, కనీసం 75శాతం పనిచేసే పురుష జనాభా వ్యవసాయేతర వృత్తులలో నిమగ్నమైన జనావాసాలను సెన్సస్ పట్టణాలుగా పరిగణిస్తారు.

ప్రాంతీయ వ్యత్యాసాలు:

2001 జనాభా లెక్క ప్రకారం... భారతదేశ నగర జనాభా 285 మిలియన్లు. ఇది మొత్తం జనాభాలో 27.78 శాతం. నగరీకరణ స్థాయిలో ప్రాంతీయ వ్యత్యాసాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉత్తర, ఈశాన్య, తూర్పు భారతదేశాలలో నగరీకరణ అల్పంగా ఉంది. ఢిల్లీ, చండీగఢ్ లు నగరాలు కావడంతో.. నగర జనాభా వాటా గరిష్ఠంగా (93%, 90%) ఉంది. పెద్ద రాష్ట్రాల జాబితాలో... తమిళనాడు అత్యధికంగా (43.8%) నగరీకరణం చెందింది. మహారాష్ట్ర, గుజరాత్‌లు 42.4%, 37.35% తో తర్వాతి స్థానాలలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో నగరీకరణం 27.08%తో జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. దేశంలో అత్యల్పంగా నగరీకరణం చెందిన రాష్ట్రాలు హిమాచల్‌ప్రదేశ్ (9.79%), బీహార్ (10.47%). భారతదేశంలోని మొత్తం నగర జనాభాలో... సుమారు 66% (2/3వ వంతు)... లక్ష లేదా అంత కంటే ఎక్కువ జనాభా ఉన్న మొదటి తరగతి (పెద్ద) పట్టణాలలోనే కేంద్రీకృతమై ఉంది. 20 వేల కంటే తక్కువ జనాభా ఉన్న నాలుగు, అయిదు, ఆరో తరగతి (చిన్న) పట్టణాలు... మొత్తం దేశ నగర జనాభాలో కేవలం 10 శాతం మాత్రమే కలిగి ఉన్నాయి.

మెట్రోపాలిటన్ నగరాలు:

ఒక మిలియన్ కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలను మెట్రోపాలిటన్ నగరాలుగా వ్యవహరిస్తారు. 2001 జనాభా లెక్కల ప్రకారం... దేశంలో 35 మెట్రోపాలిటన్ నగరాలు ఉన్నాయి. వీటి మొత్తం జనాభా 108 మిలియన్లు. అంటే... దేశంలోని మొత్తం నగర జనాభాలో 38 శాతం కేవలం 35 మెట్రోపాలిటన్ నగరాలలోనే నివసిస్తున్నారు. మొదటి ఆరు పెద్ద మెట్రోపాలిటన్ నగరాలలో... మొత్తం జనాభా సుమారు 60 మిలియన్లు. అంటే... ఈ ఆరు మెగా నగరాలు.. మొత్తం దేశ నగర జనాభాలో 20 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయన్నమాట!

1. గ్రేటర్ ముంబయి 16.4 మిలియన్లు.
2. గ్రేటర్ కలకత్తా 13.2 మిలియన్లు.
3. ఢిల్లీ 12.8 మిలియన్లు.
4. చెన్నై 6.4 మిలియన్లు.
5. బెంగళూరు 5.7 మిలియన్లు.
6. హైదరాబాద్ 5.5 మిలియన్లు.

1991-2001 దశాబ్దంలో... 13 నగరాలు కొత్తగా మెట్రో పాలిటన్ హోదాను పొందాయి. అవి.. ఆగ్రా, మీరట్, నాసిక్, జబల్‌పూర్, జంషెడ్‌పూర్, ఆసన్‌సోల్, ధన్‌బాద్, ఫరీదాబాద్, అలహాబాద్, అమృత్‌సర్, విజయవాడ, రాజ్‌కోట్. ప్రస్తుతం ప్రపంచంలోని పది అతిపెద్ద నగరాల జాబితాలో... ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ వరుసగా... 4, 6, 7 స్థానాలలో ఉన్నాయి.

మురికివాడలు:

మన దేశ నగరాలలో మురికివాడలు ఒక ప్రధాన సమస్య. ముంబయి మహానగరంలో.. దాదాపు 50 శాతం జనాభా మురికివాడలలోనే నివసిస్తున్నారు. కలకత్తాలో సుమారు 33 శాతం జనాభా మురికివాడలలో నివాసం ఉంటున్నారు. మన హైదరాబాద్ నగరంలో కూడా మురికివాడలు... మొత్తం నగర జనాభాలో 20 శాతం కలిగి ఉన్నాయి. ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలలో ఒక్క బెంగళూరులోనే కేవలం 8 శాతం జనాభా మురికివాడలలో నివసిస్తున్నారు. సాధారణంగా రైలు పట్టాలు, మురుగునీటి కాల్వల వెంబడి..నగరంలోని లోతట్టు ప్రాంతాలలో.. మురికివాడలు అభివృద్ధి చెందుతాయి. మురికి వాడలు పారిశుధ్య లోపం వల్ల దుర్గంధభూయిష్టంగా మారి... ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా తయారవుతున్నాయి.ఇందులో ప్రజలు అమానవీయ స్థితిలో నివసిస్తుంటారు. ముంబయిలోని 'ధారవి' మురికివాడ... ప్రపంచంలోని అతిపెద్ద మురికి వాడలలో ఒకటి.

1960, 70లలో మురికివాడలను నిర్మూలించటంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. కానీ తర్వాత మానవీయ కోణంలో సమస్యను విశ్లేషించి.. 1980ల నుంచి మురికివాడ లలో కనీస పౌర వసతులను కల్పించి... వాటిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్‌ల కింద మెట్రోపాలిటన్ నగరాలలో... మురికివాడలను స్వయంసమృద్ధి గల ప్రణాళికాబద్ధ నివాస గృహసముదాయాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాంతాలలో అపార్ట్‌మెంట్లను నిర్మించి, వారికి కనీస పౌర వసతులతో పాటు వైద్య, ఆరోగ్య, విద్యా సేవలను కూడా అందుబాటులోకి తెస్తున్నారు.

పెద్దనగరాలు:

వాంబే, JNNURM పథకాలను అమలుచేయడం ద్వారా... మురికి వాడలను అభివృద్ధి చేస్తున్నారు. అదే సమయంలో మురికివాడలు విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలను తీసుకుంటున్నారు. భారతదేశంలోని ప్రాచీన నగరాలు వృత్తాకార లేదా వలయాకార నిర్మితిని కలిగి ఉన్నాయి. ఉదా: వారణాసి, మధురై, మైసూరు. స్వాతంత్ర్యానంతరం రవాణా మార్గాలు,పారిశ్రామికాభివృద్ధి నగర అంతర్నిర్మాణాన్ని ప్రభావితం చేశాయి. నగరాలు జాతీయ రహదారులు, రైలుమార్గాలు వెంబడి విస్తరించటంతో అవి సెక్టర్ నమూనాను సంతరించు కున్నాయి.. మన పెద్ద నగరాలన్నీ బహుళ విధులను నిర్వర్తిస్తు న్నాయి. కొన్ని చిన్న పట్టణాలు మాత్రం ఏదో ఒక విధిలో ప్రత్యేకీకరణం సాధించాయి.

రాజధాని పట్టణాలు: గాంధీనగర్, దిస్పూర్

పారిశ్రామిక పట్టణాలు : భిలాయ్, బొకారో, జంషెడ్‌పూర్

గనుల పట్టణాలు : రాణిగంజ్, ధన్‌బాద్, గోదావరిఖని, కేత్రి, కోలార్

పర్యాటక పట్టణాలు : హరిద్వార్, గుల్‌మర్గ్, రామేశ్వరం

వాణిజ్య పట్టణాలు : ఇరోడ్, గుంటూరు, సిలిగురి

రవాణా పట్టణాలు : ఇటార్సి, జొలార్‌పెట్టయి, రేణిగుంట, గుంతకల్

అటవీ పట్టణాలు : హోషంగాబాద్, దీమాపూర్

ప్రాక్టీస్ బిట్లు

1.భారతదేశంలో జనాభా లెక్కల ప్రకారం పట్టణ హోదాకు కావల్సిన కనీస జనాభా ఎంత?

జవాబు: 5000 మంది

2.భారతదేశంలో అత్యధికంగా నగరీకరణం చెందిన పెద్ద రాష్ట్రం ఏది?

జవాబు: తమిళనాడు

3.ఈశాన్య భారతదేశంలో అత్యధికంగా నగరీకరణం చెందిన రాష్ట్రం ఏది?

జవాబు: మిజోరం

4.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని మెట్రోపాలిటన్ నగరాలు ఉన్నాయి?

జవాబు: మూడు; హైదరాబాద్ , విశాఖపట్టణం, విజయవాడ

5.జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీ, ఏయే రాష్ట్రాలలో విస్తరించి ఉంది?

జవాబు: ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్

6.దేశంలో మెట్రోపాలిటన్ నగరాలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?

జవాబు: ఉత్తరప్రదేశ్

7.1991-2001లో అదనంగా ఎన్ని నగరాలు మెట్రో పాలిటన్ హోదాను పొందాయి?

జవాబు: 12

8.భారతదేశంలో అత్యల్పంగా నగరీకరణం చెందిన రాష్ట్రమేది?

జవాబు: హిమాచల్‌ప్రదేశ్

9.భారతదేశంలో అత్యధిక మురికివాడల జనాభా కలిగిన రాష్ట్రమేది?

జవాబు: మహారాష్ట్ర

10. మెట్రోపాలిటిన్ నగరాల కనీస జనాభా ఎంత?

జవాబు: ఒక మిలియన్ (పది లక్షలు)

మానవ నిర్మిత నివాస, నివాసేతర కట్టడాల సమూహాన్నే జనావాసాలుగా అభివర్ణిస్తారు. వీటిని మానవ అభివృద్ధిలో మొదటి మెట్టుగా పరిగణించవచ్చు. కుగ్రామాలు, గ్రామాలుగా ప్రారంభమైన జనావాసాలు క్రమంగా పట్టణాలు నగరాలుగా అభి వృద్ధి చెందాయి. ఆధునిక సమాజాల్లో సంక్లిష్ట మెట్రో పాలిటన్, మెగాలోపాలిస్, కానర్బేషన్‌ల వంటి నగర జనావాసాలు రూపుదిద్దుకొన్నాయి.

నగరీకరణం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పోటీపరీక్షల్లో ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. సాధారణంగా విద్యార్థులు వివిధ రాష్ట్రాల్లో నగరీకరణ స్థాయి గురించి మాత్రమే తెలుసుకుంటారు. కానీ జనావాసాలకు సంబంధించిన, వివిధ కోణాలను విశ్లేషిస్తేనే ప్రిపరేషన్ సమగ్రంగా ఉంటుంది. వివిధ పోటీ పరీక్షల్లో జనావాసాలకు సంబంధించిన పలు ఉప అంశాలపై ప్రశ్నలడిగే అవకాశముంది. అవి...

జనావాసాలు :

- జనావాసాలను ప్రభావితం చేసే అంశాలు
- నగర జనావాసాల నిర్వచనం
- నగరీకరణ స్థాయి
- నగరీకరణ సమస్యలు
- పట్టణ/ నగర ప్రణాళిక

పైన సూచించిన అంశాల్లో వివిధ రకాల ప్రశ్నలు ఇచ్చే అవకాశముంది. కింద సూచించిన నమూనా ప్రశ్నలను అనుసరించి ఇంకా ఎన్ని రకాల ప్రశ్నలు వచ్చే అవకాశముందో విద్యార్థులు తెలుసుకోవాలి.

నమూనా ప్రశ్నలు

1. భారతదేశంలోని గ్రామీణ జనాభా సాధారణంగా?
   ఎ) 500 – 1000 మంది బి) 1000 – 2000 మంది
   సి) 2000 – 5000 మంది డి) 5000 మందికి పైగా
2. భారతదేశంలో పెద్దగ్రామాలు ప్రధానంగా ఏ రాష్ట్రంలో కేంద్రీకృతమై ఉన్నాయి?
   ఎ) పశ్చిమబెంగాల్ బి) కేరళ
   సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్
3. కింది సూచించిన ఏ గ్రామాలు రేఖీయ జనపదాలకు మంచి ఉదాహరణ?
   ఎ) అటవీ బి) వ్యవసాయ
   సి) పారిశ్రామిక డి) మత్స్యకార
4. ఏ ప్రాంతాల్లో గ్రామాలు చెదురుమదురుగా ఏర్పడతాయి?
   ఎ) పర్వత ప్రాంతాలు బి) నదీజలాలు
   సి) తీరమైదానాలు డి) దట్టమైన అరణ్యాలు
5. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కుడ్య పరివేష్టిత గ్రామాలు కనిపిస్తాయి?
   ఎ) కర్ణాటక బి) ఒరిస్సా
   సి) రాజస్థాన్ డి) జమ్ము-కాశ్మీర్
6. మన దేశంలోని ఏ రాష్ట్రంలో పారిశ్రామిక గ్రామాలు అభివృద్ధి చెందాయి?
   ఎ) తమిళనాడు బి) గుజరాత్
   సి) పశ్చిమబెంగాల్ డి) పంజాబ్
7. 2001 జనాభా లెక్కల ప్రకారం నగర జనావాసాలకు కనీస జనాభా ఎంత మంది?
   ఎ) 5000 బి) 10,000 సి) 15,000 డి) 20,000
8. భారతదేశంలో జనావాసాల ఉనికిని ప్రభావితం చేసే ప్రధానాంశం?
   ఎ) నైసర్గిక స్వరూపం బి) నేలలు
   సి) నీటి వసతి డి) రవాణా సౌకర్యాలు
9. మధ్యయుగాల్లో జనావాసాల ఉనికిని ప్రభావితం చేసిన ముఖ్యాంశం?
   ఎ) వర్షపాతం బి) భద్రత
   సి) వాణిజ్యం డి) వ్యవసాయం
10. భారతదేశంలో ఎంత జనాభా ఉంటే వాటిని మెట్రోపాలిటన్ నగరాలుగా వ్యవహరిస్తారు?
    ఎ) ఒక లక్షకు పైన బి) 5 లక్షలకు పైన
    సి) 10 లక్షలకు పైన డి) 50 లక్షలకు పైన
11. 2001 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో మెట్రోపాలిటన్ నగరం కానిది?
    ఎ) విశాఖపట్టణం బి) హైదరాబాద్
    సి) విజయవాడ డి) కర్నూలు
12. 2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభాలో నగర జనావాసాల జనాభా వాటా సుమారు?
    ఎ) 20 శాతం బి) 25 శాతం
    సి) 30 శాతం డి) 35 శాతం
13. ప్రపంచ జనాభాలో నగర జనావాసాల జనాభా వాటా సుమారు?
    ఎ) 30 శాతం బి) 40 శాతం
    సి) 50 శాతం డి) 60 శాతం
14. అత్యధిక నగరీకరణ చెందిన ఖండమేది?
    ఎ) ఐరోపా బి) ఉత్తర అమెరికా
    సి) దక్షిణ అమెరికా డి) ఆసియా
15. నగరీకరణ స్థాయి అత్యల్పంగా ఉన్న ఖండం?
    ఎ) ఐరోపా బి) ఉత్తర అమెరికా
    సి) దక్షిణ అమెరికా డి) ఆఫ్రికా
16. ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన నగరం?
    ఎ) టోక్యో బి) మెక్సికో సిటీ
    సి) న్యూయార్క్ డి) సావోపాలో
17. ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక జనాభా గల నగరాల పట్టికలో ముంబయి స్థానం?

ఎ) 3 బి) 5 సి) 6 డి) 7

18.2001 జనాభా లెక్కల ప్రకారం ఎన్ని నగర సమకలనాలు ఒక మిలియన్ కంటే ఎక్కువ జనాభాను కలిగి ఉన్నాయి?

ఎ) 20 బి) 25 సి) 30 డి) 35

19.2001 జనాభా లెక్కల ప్రకారం కింద సూచించిన ఏ కేంద్ర పాలిత ప్రాంతం అత్యధికంగా నగరీకరణం చెందింది?

ఎ) లక్షదీవులు బి) దాద్రానగర్ హవేలీ

సి) పుదుచ్చేరి డి) అండమాన్ నికోబార్ దీవులు

20.2001 జనాభా లెక్కల ప్రకారం పెద్ద రాష్ట్రాల జాబితాలో అత్యధిక నగరీకరణ చెందిన రాష్ట్రం?

ఎ) మహారాష్ట్ర బి) తమిళనాడు

సి) గుజరాత్ డి) కర్ణాటక

21.భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం అత్యల్ప నగరీకరణ చెందిన రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతమేది?

ఎ) అండమాన్-నికోబార్

బి) బీహార్ సి) సిక్కిం డి) హిమాచల్‌ప్రదేశ్

22.2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభాలో నగర ప్రాంతాల జనాభా వాటా సుమారు?

ఎ) 22 శాతం బి) 25 శాతం

సి) 28 శాతం డి) 30 శాతం

23.2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో అత్యధిక సంఖ్యలో మెట్రోపాలిటన్ నగరాలు కలిగి ఉన్న రాష్ట్రం?

ఎ) మహారాష్ట్ర బి) ఉత్తరప్రదేశ్

సి) తమిళనాడు డి) గుజరాత్

24.2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభాలో ఒక లక్షకు పైగా జనాభా గల మొదటి తరగతి పట్టణాలు/ నగరాల జనాభా వాటా సుమారు?

ఎ) 50 శాతం బి) 55 శాతం

సి) 60 శాతం డి) 65 శాతం

25.జతపర్చండి.

మెట్రోపాలిటన్ నగరం	రాష్ట్రం
ఎ) అసన్‌సోల్	1) గుజరాత్
బి) రాజ్‌కోట్	2) హర్యానా
సి) ఫరీదాబాద్	3) పశ్చిమబెంగాల్
డి) జంషెడ్‌పూర్	4) జార్ఖండ్

	ఎ	బి	సి	డి
ఎ)	1	3	4	2
బి)	2	1	4	3
సి)	3	1	4	2
డి)	3	1	2	4

26.భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం మురికివాడల జనాభా శాతం అత్యల్పంగా ఉన్న ప్రధాన నగరం?

ఎ) ఢిల్లీ బి) ముంబయి

సి) కోల్‌కత డి) బెంగళూరు

27.ఆంధ్రప్రదేశ్‌లో ఏ పట్టణాన్ని రవాణా పట్టణంగా పరిగణించవచ్చు?

ఎ) విజయవాడ బి) నర్సీపట్నం

సి) రేణిగుంట డి) ఖమ్మం

28.నక్షత్ర ఆకార గ్రామాలు సాధారణంగా ఎక్కడ ఏర్పడతాయి?

ఎ) పర్వత పాదాల వద్ద బి) రహదారి కూడళ్లు

సి) తీర ప్రాంతాలు డి) ఎడారి ప్రాంతాలు

29.నీహారికా గ్రామాలు భారతదేశంలోని ఏ ప్రాంతంలో ఏర్పడి ఉన్నాయి?

ఎ) బీహార్ బి) పంజాబ్

సి) ఆంధ్రప్రదేశ్ డి) మహారాష్ట్ర

30. కింది వాటిలో విద్యాకేంద్రం కానిది?

ఎ) పంత్‌నగర్ బి) రూర్కి

సి) పిలాని డి) రేవా

31. నగరాల కేంద్ర భాగంలో సాధారణంగా ఏ మండలం ఉంటుంది?

ఎ) వాణిజ్య బి) నివాస

సి) పారిశ్రామిక డి) మురికి వాడలు

32.బ్రిటిష్ పాలనా కాలంలో భారతదేశంలో నగరాల అంతర్నిర్మాణాన్ని విశేషంగా ప్రభావితం చేసిన అంశం?

ఎ) జాతీయ రహదారులు

బి) రైలుమార్గాలు

సి) ప్రభుత్వరంగ సంస్థలు

డి) నివాస గృహ సముదాయాలు

33.భారతదేశంలో నగరాలు వేగంగా విస్తరించడానికి ప్రధాన కారణం?

ఎ) గ్రామాల నుంచి వలసలు

బి) పట్టణాల నుంచి వలసలు

సి) నగరాల్లో అవస్థాపనా సౌకర్యాల అభివృద్ధి

డి) పైవన్నీ

34.హైదరాబాద్ నగరం ప్రధానంగా ఏ జాతీయ రహదారి వెంబడి విస్తరించింది?

ఎ) NH 7 బి) NH 9 సి) NH 5 డి) NH 284

35.హైదరాబాద్ నగర అంతర్నిర్మాణం ఏ నమూనాను పోలి ఉంటుంది?

ఎ) ఏకకేంద్రీయ వలయాలు

బి) బహుళ కేంద్రకాలు

సి) సెక్టారు

డి) పైవేవీ కావు

సమాధానాలు

1 ఎ	2 బి	3 డి	4 ఎ
5 సి	6 ఎ	7 ఎ	8 సి
9 బి	10 సి	11 డి	12 సి
13 సి	14 బి	15 డి	16 ఎ
17 బి	18 డి	19 సి	20 బి
21 డి	22 సి	23 బి	24 డి
25 డి	26 డి	27 సి	28 బి
29 ఎ	30 డి	31 ఎ	32 బి
33 ఎ	34 బి	35 సి	